సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్‌తో నేడు 'సాక్షి' ఫోన్ ఇన్



కె.నరసింహ

సత్తుపల్లి: సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను కమిషనర్ కె.నరసింహ దృష్టికి తీసుకెళ్లి పరిష్కా రానికి పాటుపడేలా 'సాక్షి' నిర్వహించింది. ఈమేరకు ప్రజలు తమ సమస్యలను నేరుగా కమిషనర్‌కు వివరిం చేందుకు గాను 'ఫోన్ ఇన్' నిర్వహిస్తోంది. పారిశుద్ధ్యం, తాగు నీరు, రహదారులు తదితర సమస్యలపై ప్రజలు వివరిస్తే వాటి పరిష్కార మార్గాలపై కమిషనర్ సమాధానమిస్తారు.

తేదీ : 09 - 04 - 2025, గురువారం
సమయం : ఉదయం 10-30నుంచి 11-30గంటల వరకు
ఫోన్ చేయాల్సిన నంబర్ :
97053 46758

క్లుప్తంగా

ఆత్కూర్ చెక్‌పోస్ట్ తనిఖీ



తనిఖీ చేస్తున్న మార్కెట్ చైర్మన్

మధిర: మధిర పట్టణంలోని ఆత్కూరు వద్ద ఉన్న చెక్‌పోస్టును బుధవారం మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు తన సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ముందుగా రిజిస్టర్లు పరిశీలించి.. అన్ని సవ్యంగా ఉన్నాయా లేదా అని తెలుసుకున్నారు. ధాన్యం లారీలను చెక్ చేసిన తర్వాతే వాటిని అనుమతించాల న్నారు. వీరి వెంట సెక్రటరీ చంద్రశేఖర్, సూప ర్‌వైజర్ దినేష్ కుమార్ ఉన్నారు.

మధిర మార్కెట్‌కు లక్ష్యానికి మించి ఆదాయం

మధిర: మధిర వ్యవసాయ మార్కెట్ 2024–25 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యానికి మించి ఆదాయం సాధించింది. తాజాగా ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.4,75,19,000 వసూ లు చేయాల్సి ఉండగా, రూ.4,84,20,000 వసూలవడం విశేషం. గత ఐదేళ్లలో రెండుసార్లు మినహా 2020–21, 2023–24తో 2004–25లో లక్ష్యాన్ని దాటడంపై మార్కెట్ ఉద్యోగులను అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సుబా బుల్, మిర్చి, ధాన్యం, పత్తి తదితర పంటల క్రయవిక్రయాల ద్వారా మార్కెట్‌కు అత్యధిక ఆదాయం వచ్చినట్లు ఉద్యోగులు తెలిపారు.

పెంచిన ధరలు తగ్గించాలి

వైరా: కేంద్రం పెంచిన గ్యాస్, డీజిల్ ధరలు తగ్గించాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. బుధవారం బోం తు సమత అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం వైరా పట్టణ, శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయిల్ కంపెనీలకు లాభాలు సంపాదించి పెట్టడం కోసమే కేంద్రం ధరలు పెంచిందన్నారు. ఈ నెల 11న జ్యోతిబా పూలే జయంతి, 14న అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలన్నారు. బీజేపీ పాలనపై ప్రజలను చైతన్య పరిచి ఉద్య మాలకు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు రాంబాబు, సుధాక ర్, వలపరెడ్డి, రజిత, రామారావు తదితరు లు పాల్గొన్నారు.

మంచి మార్కులు సాధించాలి

మధిర: విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని వక్తలు ఆకాంక్షించారు. బుధవారం మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవీంద్రారెడ్డి రచించిన త్రిబుల్ టీపీ స్టడీ మెటీరియల్ (తెలంగాణ చరిత్ర సంస్కృతి)ను ఆవిష్కరించారు. అలాగే టీపీ ఆరో సెమిస్టర్ విద్యార్థులకు స్టడీ మెటీ రియల్ ఉచితంగా పంపిణీ చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ.అరుణ చేతుల మీదుగా పుస్తక ఆవిష్కరణ చేసి.. పుస్తకాలను ఉచితం గా అందించారు. కార్యక్రమంలో కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎస్.జంధర, డాక్టర్ పి.సుజాత, టి.వెంకటలక్ష్మి, ఎస్.జ్యోతి, ఎం.హరిత, పి.శ్రీనివాసరావు, బి.మాధవి, డాక్టర్ ఎన్.సుబ్బరాజు, ఎన్.ఫణీంద్ర కుమార్, ఎస్.సురేష్, ఎం.శివకుమారి పాల్గొన్నారు.

స్కూల్ యూనిఫాం సకాలంలో అందించాలి

చింతకాని: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సకాలంలో స్కూల్ యూనిఫాం అందించాలని తహసీల్దార్ కూరపాటి అనంత రాజు తెలిపారు. మండల కేంద్రంలోని రైతువే దికలో స్కూల్ యూనిఫాం కుట్టే విధానంపై స్వయం సహాయక సంఘాల మహిళలకు బుధ వారం అవగాహన సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి రామారావు, ఐకేపీ ఏపీఎం శ్రీనివాసరావు, పాఠశాల హెచ్‌ఎంలు, సీసీలు పాల్గొన్నారు.



మహాలక్ష్మి.. మాకేది ?

పల్లె వెలుగు బస్సు

- పల్లెలకు చేరని పల్లె వెలుగు బస్సులు
- బస్సులు లేక ఆటోల్లోనే ప్రయాణం
- ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న కాచారం గ్రామస్తులు

ఎర్రుపాలెం: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే దుకు మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టింది. కానీ.. ఈ పథకం మండలంలోని పలు గ్రామాలకు అందని ద్రాక్షగానే మిగిలింది. దీంతో మహిళలు మహిళ మహాలక్ష్మి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాలకు చేరని బస్సులు..

మండలంలోని కాచారం, కొత్తగోపవరం, గట్ల గౌరారం, నారాయణపురం, సత్యనారాయణపురం, కొత్త గోపవరం, భవానీపురం, రామాపురం, కొత్త పాలెం, ఎంపీటీ ఉపేంద్రరావు, కేశిరెడ్డిపల్లి, తదితర గ్రామా లకు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులు వెళ్లడం లేదు. దీం తో ఆయా గ్రామాల్లోని మహిళలకే కాకుండా ఏ వర్గాలకు ఆర్టీసీ సేవలు అందడం లేదు.

ఇబ్బందుల్లో ప్రయాణికులు..

బస్సులు రాకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కళాశాల, పాఠశాల విద్యార్థులు సైతం ఇబ్బంది పడుతు న్నారు. మారుమూల గ్రామాలకు మధిర డిపో నుం చి కనీసం ఒక్క ఆర్టీసీ బస్సు కూడా వేయకపోవడం తో ఆటోల్లోనే ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెల కొంది. పల్లె వెలుగు పేరుతో బస్సులను ప్రవేశ పెట్టిన ఆర్టీసీ పల్లెలకే పంపని తీరుతో ఆ సంస్థ పట్ల ప్రజల్లో అసహనం పెరిగింది.

మొరపెట్టుకున్న గ్రామస్తులు..

పల్లెలకు బస్సులు చేరడం లేదని కాచారం గ్రామస్తు లు ఈ నెలలో పర్యటనకు వచ్చిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు విన్నవించారు. దీంతో విద్యార్థులు, గ్రామస్తుల ఆటోల్లోనే భయంభయం గా ప్రయాణించాల్సి వస్తుందని, ఇకనైనా ఆర్టీసీవారు బస్సులు నడపాలని కోరారు. మధిర నుంచి ఎర్రుపాలెం టు విజయవాడ నడిచే బస్సు లు వస్తే ఒకే సారి వస్తాయి.. లేకపోతే గంటల కొద్దీ నిరీక్షించాల్సి వస్తుంది. కొన్ని గ్రామాలకైతే బస్సు ఏ సమయానికి వస్తుందో కూడా తెలియక ప్రయాణికు లు ఇబ్బందిపడిన సందర్భాలు అనేకమున్నాయి.

బస్సులు రావడం లేదు..



నేను కాచారం గ్రామస్తురాలిని, ఏళ్లుగా మా గ్రామానికి బస్సు సర్వీసులు నడపడం లేదు. దీం తో మేమంతా ఆటోల్లోనే ప్రయాణాలు సాగించాల్సి వస్తుంది. లేకపోతే గ్రామం నుండి ఆరు కిలోమీటర్ల దూరం నర్సింహాపురం గ్రామానికి వస్తే ఒకపల్లె వెలుగు బస్సు వస్తుంది. అది పోయిందంటే ఇక ఆటోలే దిక్కు. పాలకులు, ఆర్టీసీ అధికారులు విన్నవించినా ఫలితం లేదు.

– మొండితోక ప్రవంతి, కాచారం

పది కి.మీ దూరం వెళ్లాలి..



నేను కొత్త గోపవరం గ్రామం లో ఉంటాను. మా ఊరికి పల్లె వెలుగు బస్సు రావడం లేదు. ఇకపోతే పల్లెవెలుగు ఎక్కాలంటే మా ఊరి నుంచి టీవీపురం గ్రామం వరకు (పది కిలోమీటర్లు) ప్రయాణించాలి. బస్సులు లేకపోవడంతో పాఠశాలలకు, కళాశా లకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసు కోవాలి.

– గోపుమ లావణ్య, కొత్తగోపవరం

డ్రైవర్ల కొరత ఉంది..



ప్రస్తుతం మధిర ఆర్టీసీ డిపోలో డ్రైవర్ల కొరత ఉంది.. రిక్రూట్ మెంట్ పూర్తి అయితే మారు మూల గ్రామాలకు కూడా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం నడుపుతున్న సర్వీసులకే డ్రైవర్లు లేక ఇబ్బంది అవుతుంది. ఇప్పటి వరకు నేరుగా ప్రజల నుంచి ఎటువంటి వినతులు అందలేదు. ఒకవేళ వస్తే సర్వీసులపై ఆలోచిస్తాం.

డి.శంకర్‌రావు, మధిర ఆర్టీసీ డిపో మేనేజర్

ప్రభుత్వ ఆస్పత్రిలో సేవలు మెరుగుపడాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాగమయి

పెనుబల్లి: ప్రభుత్వ ఆస్పత్రిపై నమ్మకంతో వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని సత్తుప ల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి సూచించారు. పెనుబల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం జరిగిన డెవలప్‌మెంట్ సొసైటీ సమావేశంలో ఆమె మాట్లా డారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించ డమే కాక ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిం చాలని తెలిపారు. అతర్వాత ఓపీ, ఐసోలేషన్ వార్డులు, ల్యాబ్, ఎక్స్‌రే తదితర విభాగాలను ఆమె తనిఖీ చేశారు. ఈమేరకు ఆస్పత్రి ఆవరణలో అద్దు గా ఉన్న స్తంభాలు తొలగింపు, మినరల్ వాటర్ ప్లాంట్, సోలార్ లైట్లు,ప్రహరీ గోడ నిర్మాణం, డయాలసిస్ సెంటర్, డెంటల్ చైర్, ఆర్థో టేబుల్, వాటర్ ట్యాంక్ ఆవశ్యకత మెడికల్ ఆఫీసర్ కిర ణ్‌కుమార్ వివరించగా పరిష్కారంపై ఎమ్మెల్యే రాగమయి సానుకూలంగా స్పందించారు. తహసీల్దార్ గంటా ప్రతాప్, విద్యుత్ శాఖ ఏఈ రవితేజ, ఎంపీడీఓ ఉపేంద్రయ్య, సత్తుపల్లి మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, ఆస్పత్రి అభి వృద్ధి కమిటీ సభ్యులు బుర్రా కృష్ణమోహి, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, కల్లూరు మార్కెట్ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావుతో పాటు వి.వెంకటేశ్వ రరావు, అలుగోజు చిన్నస్వామి, మాలోతు రాధాకృ ష్ణ, చీకటి రామారావు, దొంతు మాదవరావు, వం గా దామోదర్ తదితరులు పాల్గొన్నారు. కాగా, మండలంలోని రామచంద్రరావు బంజర్‌లో పలు ప్లాట్లకు అనుమతులపై నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్యే రాగమయి తహసీల్దార్ గంటా ప్రతాప్‌ను ఆదేశించారు. అనుమతులు లేకుండా ప్లాట్లు నిర్మ హిస్తున్నారన్న స్థానికుల ఫిర్యాదుతో ఆమె పరిశీల నకు వెళ్లగా తాళాలు వేసి ఉండడంతో తహసీల్దా ర్‌కు సూచనలు చేశారు. నాయకుడు అలుగోజు చిన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

కల్లూరు: రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామ లింగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం పేరువం చ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి.. కొర్ల గూడెం మార్కెట్ కమిటీ చైర్మన్ కీసర వెంకటేశ్వరరె డ్డితో మాట్లాడారు. కల్లూరు మండలంలోనే దాదాపు 7లక్షల క్వింటాళ్ల ధాన్యం పొలాల్లో రాశు లుగా పోసి ఉండగా, ఇప్పటి వరకు ప్రభుత్వం కాం టవేయకుండా రైతులను ఆందోళనకు గురి చేస్తుం దన్నారు. కొన్ని చోట్ల కాంట వేసినా గాని రైస్ మిల్లర్లు కొనుగోలు చేయడం లేదన్నారు. కార్యక్ర మంలో బీజేపీ మండల అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు అనిల్‌కుమార్, వెంకటరెడ్డి, నరసిం హారావు, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం, గుంటుప ల్లిగోపవరం గ్రామాల్లో దెబ్బతిన్న మొక్కజొన్న, బొప్పాయి తదితర పంటలను సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దివ్వెల వీరయ్య పరిశీలించారు. కార్యక్ర మంలో మండల నాయకులు కోటేశ్వరరావు, హను మంతురావు, జానీ, చిన్న కోటేశ్వరరావు తదితరు లు పాల్గొన్నారు.

వైభవంగా జలబిందెల మహోత్సవం

సత్తుపల్లిరూరల్: బేతుపల్లి శ్రీఅంకమ్మతల్లి తిరునాళ్ల ఉత్సవాల సందర్భంగా బుధవారం జలబిందెల కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. పూలకొప్పెర, విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆల యకమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి అంకమ్మ జాతర

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెంలో ఐదు రోజుల పాటు జరిగే అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్దిరామమ్మల జాతర గురువారం మొదలుకానుం ది. ఈనెల 14వ తేదీ వరకు జరిగే జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గ్రామంలో 120 ఏళ్ల క్రితం అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్దిరామమ్మ కొలువుదీర గా తొలినాళ్లలో చిన్న ఆలయం ఉండేది. ఆతర్వాత మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు ఆలయ చైర్మన్ గా వ్యవహరించిన సమయంలో దాతల సహకారం తో అభివృద్ధి చేశారు. ప్రస్తుతం ఆలయానికి అను సంధానంగా కల్యాణ మండపం కూడా నిర్మిం చారు. కాగా, జాతరలో భాగంగా చివరి రోజైన 14వ తేదీన అమ్మవార్ల దర్శనం ఉంటుంది. అన్నా రుగూడెంతో పాటు పరిసర గ్రామాల నుంచి హాజరయ్యే భక్తుల సమక్షాన ప్రభలతో ఊరేగింపు నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకుడు సుబ్రమణ్యేశ్వరశర్మ తెలిపారు.

వైరాలో భద్రాద్రి బ్యాంక్ ప్రారంభం

వైరా: భద్రాద్రి బ్యాంకు 22వ శాఖను వైరాలో ఆ బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లా డుతూ.. ఒక్క శాఖతో ఖమ్మంలో ప్రారంభించిన బ్యాంక్ ప్రస్తుతం 22 శాఖలకు ఎదిగిందన్నారు. బ్యాంక్ స్ట్రాంగ్ రూమ్‌ను వర్తక సంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు ప్రారంభించగా, క్యాష్ కౌం టర్‌ను హరి హర సుత అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావూరి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో బ్యాంక్ సీఈఓ వేణుగోపాల్, డీజీఎం ఎల్.వినోద్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

కొణిజర్ల: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మండలం లోని పెద్దగోపతిలో మండల స్థాయి క్రికెట్ పోటీ లను మాజీ సర్పంచ్ నర్సయ్య, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాసరావులు ప్రారంభించారు. ఊటుకూరి రం జిత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో నాయకులు బాబూరావు, సత్యనారాయణ, ప్రశాం త్, గోపి తదితరులు పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయండి

వైరా/కల్లూరు: ఈ నెల 13న టీయూసీఐ ఆధ్వర్యం లో వైరాలో నిర్వహించే మహాసభను జయప్రదం చేయాలని టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు వెంకన్న, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు సీవై పుల్లయ్య తెలిపారు. బుధవారం కల్లూరు పట్టణం లో ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా వైరాలోని స్థానిక విక్రమ్ భవన్ నుంచి పాత బస్టాండ్ మీదుగా వైరా కొత్త బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వ హించారు. వారు మాట్లాడుతూ.. కార్మిక చట్టాలను హక్కులను హరించి వేస్తున్న కేంద్రంపై పోరాటానికి సంఘం కార్యకులను సమాయత్తం చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు పుల్లా రావు, సత్యం, మాదవరావు, కోటేశ్వరరావు, లచ్చిరామ్, లాజరు, బాబు, దర్గయ్య, దస్తగిరి, వెం కటేశ్వర్లు, సైదులు, అర్జునరావు పాల్గొన్నారు.

సన్మానం

తల్లాడ: ఖమ్మం జిల్లా కోర్టు నందు బార్ అసోసియే షన్ అధ్యక్షుడిగా ఎన్నికైన తొండపు వెంకటేశ్వర రావును బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో సన్మానిం చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంక టరామారావు, కృష్ణారావు, కిరణ్, నరేష్, రమేష్, సాయిచంద్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణపరిధిలో గురువారం ఉదయం 8 గంటల నుంచి 11.30 గంటల వరకు సత్తుపల్లి పట్టణ రెండో ఫీడర్‌లో లైన్ మరమ్మతుల వలన విద్యుత్ సరఫరా నిలిపివే స్తున్నట్లు పట్టణ ఏఈ శరత్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూపల్లి హాస్పిటల్ రోడ్, గౌతమ్ కాలేజ్ రోడ్, మహాత్మా గాంధీ రోడ్డు, కల్యాణదుర్గ రోడ్, జీవీ మాల్ ఏరియా మెయిన్‌రోడ్‌కు విద్యుత్ అంతరాయం కలుగు తుందని తెలిపారు.

వంద పడకల ఆస్పత్రిని ప్రారంభించాలి

మధిర: నూతనంగా నిర్మించిన వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని ప్రారంభించాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం వంద పడకల ఆస్పత్రి ఎదుట పట్టణ బీజేపీ అధ్యక్షుడు శివ రాజు సుమంత్ ఆధ్వర్యంలో నాయకులు నిర సన తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి సాంబశివరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కృష్ణారావు, మండల అధ్యక్షులు శేఖర్ రెడ్డి, రమేష్, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి

తల్లాడ/ఎర్రుపాలెం: మండలంలోని అన్ని గ్రామాల్లో బీజేపీని మరింత బలోపేతం దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ రామలింగే శ్వరరావు అన్నారు. బుధవారం తల్లాడలో ఉల్లా నాగులు అధ్యక్షతన నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అదే విధం గా ఎర్రుపాలెంలో నిర్వహించిన పార్టీ నాయ కుల సమావేశంలో ఆ పార్టీ అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. మండల కమిటీ అధ్యక్షుడు నూతక్కి నర్సింహారావు, నాయకులు వెంక టరామారావు, కృష్ణారావు, తదితరులున్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయండి

తల్లాడ: ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతు ర్తిలో జరగనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. బుధ వారం మండలంలోని నారాయణపురంలో రెడ్డెం వీరమోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్య దర్శి వెంకటలాల్, పట్టణ అధ్యక్షులు జీవీఆర్, వెంకటలాల్, ఈసూబ్, కోటిరెడ్డి, శ్రీనివాస రెడ్డి, వలపతి, దుగ్గురావు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వండి

ఏన్కూరు: రాజీవ్ యువవికాసం పథకంలో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పిం చాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరే షన్ జర్నలిస్టులు కోరారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎస్.రమేష్‌కు బుధవారం వినతిపత్రం అందిం చారు. కార్యక్రమంలో మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఎంపీకి వినతి

బోనకల్: బోనకల్ ఆర్వోబీపై లైటింగ్ ఏర్పాటు కోసం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డికి టెలికామ్ అడ్వయిజరీ కమిటీ డైరెక్టర్ ఉమ్మనేని కృష్ణ బుధవారం ఖమ్మంలో వినతిపత్రం అం దించారు. ఆర్వోబీపై లైటింగ్ లేకపోవడం వలన పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో.. ఎంపీ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

గాలిదుమారం.. బీభత్సం

పడిపోయిన ఇళ్లు, విద్యుత్ స్తంభాలు



గాలి ఉధృతికి పడిపోయిన రేకుల ఇల్లు

కల్లూరురూరల్: మండలంలో మంగళవారం రాత్రి వీచిన ఈదురు గాలులు, వర్షానికి ఇళ్లు దెబ్బతిన్నాయి. అదే విధంగా పలు కరెంట్ స్తంభాలు పడిపోవడంతో.. విద్యుత్ సరఫరాకు అంత రాయం ఏర్పడింది. కప్పలబంధంకు చెందిన నిరుపే దలైన బసవయ్య, రాయల కృష్ణ, దాసరి చిన్నక్రిష్ణు లకు చెందిన రేకుల ఇళ్లు పడిపోయాయి. దెబ్బతిన్న ఇళ్లను రెవెన్యూ సిబ్బంది పరిశీలించారు. బాధితుల సహాయం అందించాలని పలువురు కోరారు.

ఈదురు గాలులకు కూలిన రేకుల ఇల్లు



సత్తుపల్లిరూరల్: కిష్టాపురంలో నేలమట్టమైన రేకుల ఇల్లు

సత్తుపల్లిరూరల్: కిష్టాపురం గ్రామానికి చెందిన ఆరే పల్లి చెన్నారావుకు చెందిన షెడ్ పూర్తిగా ఈదురు గాలులకు ధ్వంసం కావటంతో రూ.లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు వాపోయారు. బేతుపల్లికి చెం దిన సిద్దినబోయిన రామకృష్ణకు చెందిన ఇల్లు ధ్వం సమైంది. ఇంటిపై రేకులు, చెట్లు కట్టిన పట్టాలు ఎగిరిపోయాయి. అధికారులు పరిశీలించి ఆదు కోవాలని బాధితులు కోరుతున్నారు.

నేలవాలిన వరి, మొక్కజొన్న, రాలిన మామిడి..



తల్లాడ: గొల్లగూడెంలో మామిడి తోటలో నేలరాలిన మామిడి కాయలు

తల్లాడ/మధిర/ వైరారూరల్: గాలిదుమారాని కి మండలంలోని తల్లాడ, బిల్లుపాడు, రామచంద్రా పురం, మిట్టపల్లి, కుర్నవల్లి, రామానుజవరం, లక్ష్మీ పురం, కలకొడిమ, రంగంబంజర, మల్లారం దా, నూతనకల్ గ్రామాల్లో మామిడి తోటల్లోని కాయలు చెట్లపై నుంచి రాలి పడ్డాయి. అలాగే వరిపైరు నేలకొరిగింది. అదే విధంగా ముదిగొండ మండలంలోని గ్రామాల్లో మొక్కజొన్న పంట నేల వాలగా.. బుధవారం ఏఓ వీణ పరిశీలించారు. , వైరాలోని పలుచోట్ల వరి నేలవాలిపోయింది. మొత్తానికి గాలి దుమ్ము వరి, మామిడి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది.



వైరారూరల్: నేలకొరిగిన వరి

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



సత్తుపల్లిటౌన్: ర్యాలీలో పాల్గొన్న సూపర్‌వైజర్ మహాలక్ష్మి

కల్లూరు/సత్తుపల్లిటౌన్: గర్భిణులు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవటం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ నిర్మల జ్యోతి అన్నారు. ఏసీడీపీఓ రత్నమ్మ ఆధ్వ ర్యంలో గృహ సందర్శనలో భాగంగా బాలింత మెరుగు మానిక్ గృహంలో నిర్వహించిన పోషణ్ పఖ్వాడ్ కార్యక్రమంలో సీడీపీఓ పాల్గొన్నారు. అదే విధంగా సత్తుపల్లి పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో పోషణపక్షం సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహాలక్ష్మి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణీగా గుర్తించిన వెంటనే అంగన్‌వాడీ కేంద్రంలో పేరు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఏప్రిల్ 22 వరకు పోషణ్ పఖ్వాడ్ కార్యక్రమాలు నిర్వహిస్తా మని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చం ద్రశేఖర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సంధ్యారాణి, భవాని, వెంకమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ కారాలాల్, అంగన్‌వాడీ టీచర్లు లిల్లీ, జానీ, ప్రశాం తి, రాణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

బాగుపడుతున్న కాల్వలు



తల్లాడ: డ్రైనేజీల్లో పేరుకుపోయిన మురుగు ముందుకు కదలకపోవ డంతో.. తల్లాడ పంచాయతీ పరిధిలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై బుధవారం 'జలా ఉంటే మురుగు నీరు పోయేదెలా'? అనే శీర్షికన సాక్షి అటి స్ట్ ఫీచర్ ద్వారా వార్త ప్రచురితమైంది. దీంతో ఈఓ కృష్ణారావు స్పందించి జేసీబీ వర్కర్లను శుభ్రం చేయా లని ఆదేశించడంతో.. వారు కాలువలను శుభ్రం చేసి, కాల్వల్లో మురికి నీరు సరఫరా జరిగేలా చర్య లు చేపట్టారు.

డ్రైనేజీలో పూడిక తీస్తున్న పంచాయతీ కార్మికులు

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

తల్లాడ/ముదిగొండ: మండలంలోని బస్వాపురం, కుర్నవల్లి గ్రామాల్లో బుధవారం ధాన్యం కొను గోలు కేంద్రాలను కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ ప్రారంభించారు. అదే విధంగా ముదిగొండలోని.. పెద్దమండవలో ఐకేపీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల ఏపీఎం విజయకుమారి ప్రారంభించారు. కల కొడిమ, కుర్నవల్లి సొసైటీ అధ్యక్షులు నరసిం హారావు, ప్రదీప్‌రెడ్డి, ఏఓలు ఎండి.తాజుద్దీన్, వేణు, ఏఈఓ నాగలక్ష్మి, సీతలు, నరసింహారెడ్డి, రాంకిరణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమాఖ్యలకు అవగాహన

ఏన్కూరు: స్థానిక ఐకేపీ కార్యాలయంలో భారత మాత మండల సమాఖ్యలకు బుధవారం అవగాహ న సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఏపీఎం వెం కటరామారావు మాట్లాడుతూ.. ప్రతీ స్వయం సహాయక సభ్యురాలు ప్రభుత్వం కల్పించిన అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్ర మంలో సీసీలు, గ్రామ సమాఖ్య అధ్యక్షులు, డీపీఎ లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం

తల్లాడ: మండలంలోని నారాయణపురం అంగన్ వాడీ కేంద్రంలో బుధవారం అక్షరాభ్యాసం నిర్వ హించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సెయ్యి కాల ప్రాముఖ్యతను వివరించి చిన్నారులకు అక్ష రాభ్యాసం గావించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ నస్రత్, సూపర్‌వైజర్ భద్రమ్మ, అంగన్‌వాడీ టీచర్లు వెంకటరత్నం, అన్నపూర్ణ, ప్రమీల, వెంకర మణ పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమానికి నగదు వితరణ

కల్లూరు: ఈ నెల 11న అయ్యప్పస్వామి జన్మదినం సందర్భంగా కల్లూరు కనకగిరి శివాలయంలో జరిగే అన్నదాన కార్యక్రమానికి కాటేపల్లి కిరణ్‌కుమార్ ద్వారా టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు రూ.10 వేలు వితరణ అందించారు. ఆలయంలో గురుస్వామి రాచర్ల నాయర్ ఆధ్వర్యంలో ఉదయం స్వామికి అభిషేకాలు, మధ్యాహ్నం అన్న దాన కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

ఆడ బిడ్డతోనే సృష్టి మనుగడ

ఆడ పిల్లలు లేకపోతే సృష్టి మనుగడ ప్రశ్నార్థ కంగా మారుతుందని, ఆడ బిడ్డలతోనే సృష్టి మనుగడ అని పలువురు అధికారులు పేర్కొ న్నారు. మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా బుధవారం సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ఆడబిడ్డ పుట్టిన వారి ఇళ్లకు వెళ్లి దంపతులను సన్మానిం చి సర్టిఫికెట్లు అందించారు. పండ్లు, స్వీట్లు అం దించి శుభాకాంక్షలు తెలిపారు. ఆడపిల్లను భారంగా భావించొద్దని, మగ పిల్లలతో సమా నంగా పెంచి చదివించాలని కోరారు.

– సాక్షినెట్‌వర్క్



చింతకాని: బొప్పారంలో బాలిక తల్లిదండ్రులను సన్మానించి పత్రాన్ని అందిస్తున్న డీపీఓ ఆశాలత



వేంసూరు: రాయుడుపాలెంలో..



కొణిజర్ల: క్రాంతినగర్‌లో వసంత-నాగేశ్వరరావు దంపతులను సత్కరించి సర్టిఫికెట్ అందిస్తున్న అధికారులు



ఏన్కూరులో..